# మొగలి ముళ్లు

-కాకాని కమల

సాయంత్రం ఐదుగంటలు దాటింది. సంధ్య వెలుతురు ఇంకా పోలేదు.

"ఉర్రేయ్ వెంకా..." కేక వింటూ ఇంట్లోంచి బయటికి వచ్చాడు సాంబి రెడ్డి.

కూతురి పెళ్లినాటికని ప్రత్యేకంగా ఆర్డరిచ్చి వేయించుకున్న వెండీ జరీ అంచు పంచె కొసని, కొనవేలితో పైకి ఎత్తి పట్టుకొని భుజం మీది వెండి జరీ ఉత్తరీయం సరిచేసుకుంటూ ఇంటి ముందు అరుగుమీద ఉన్న ఫ్రేమ్ కుర్చీలో కూర్చున్నాడు.

పెళ్లిపందిరి కింద నేలంతా కొబ్బరిపుల్లల చీపురుతో తుడిచి నీళ్లు చల్లుతున్న వెంకడు చేతిలోని నీళ్ల చెంబు బకెట్‌లో పడేసి "దొరా" అంటూ తలగుడ్డ నడానికి చుట్టుకుంటూ సాంబిరెడ్డి ముందుకి వచ్చాడు.

"ఉరే వెంకా, సువర్ణ మొగలిపూలు మోజు పడుతుందిరా. ఆ పూలు లేందే జడ కుట్టుకోదంట. పేచీ పెట్టిందిరా. దానికి మొగలిపూల పొత్తులు కావాలంట" వ్రేళ్లకున్న వజ్రపు ఉంగరాలు, నవరత్నాల ధగధగ మెరుస్తూ ఉండే లంక పుగాకు చుట్ట జేబులోంచి తీశాడు. వెంకన్న అగ్గిపెట్టె తీసి పుల్ల వెలిగించి దొరగారి చుట్ట వెలిగించాడు.

గుప్పున పొగ వదులుతూ "ఎట్లరా వెంకా. సువర్ణ సంగతి మీకందరికీ తెలిసిందే. ఆరు నూరయినా నూరు ఆరు అయినా అది పట్టిన పట్టు వదలదు. మన పొలం కాడ పుంతలో ఉన్న తాటి తోపుల్లోకి వెళ్లి మొగలి పొత్తులు తెంపుకురండి. అది రేత్తిరికి శోభనం గదిలోకి పోనని మొండికేసిందంటే మన పరువు పోతుంది" అన్నారు పకపక నవ్వుతూ.

వెంకన్న ఉలిక్కిపడ్డాడు.

"ఇప్పుడా?" అన్నాడు బయట ముసురుకుంటున్న చీకట్లని చూస్తూ.

సాంబిరెడ్డి మళ్లీ పకపక నవ్వాడు.

"కావల్సింది ఇప్పుడేరా. ముహూర్తం రేత్తిరి కేగా?" అన్నాడు. వంద ఎకరాల మాగాణికి భూకామందు. ఒక్కతే కూతురు సువర్ణ. అల్లుడు అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీరు. పెళ్లి అయింది. రేత్రికి గదిలోకి పంపుతున్నారు. తీరా చేసి అమ్మలక్కలు పూలజడ వేయబోతే "నాకు మొగలి పొత్తులు కావాలి. అవి లేకపోతే నేను జడ వేసుకోను. గదిలోకి పోను" అని భీష్మించుకుంది సువర్ణ.

"ఈ మాట కాస్త ముందుగా చెపితే బాగుండేది దొర. కడియం నుంచి గులాబీ బుట్టలు తెప్పించాం. అవి చాలు అనుకున్నాం దొరా" అన్నాడు వెంకన్న.

"నేను అట్టనే అనుకున్నానురా. కానీ సువర్ణ ఇప్పుడు చెప్పింది. అదో మాట అందంటే జరిగితీరాల్సిందే. ఆ పూలు లేకపోతే ఊరుకోదు. రాద్ధాంతం చేస్తుంది. పోండి... పోయి కాసిన్ని పొత్తులు కోసుకుని రండి" అన్నాడు.

"ఆ మొగలిపొదల్లోకి మేం ఎవరం పోలేం కదా దొరా. మన సత్తెం ఒక్కడే పోగల్డు దొరా. కాని...."

"ఆడ్నే పొమ్మనండిరా. మీరు తోడు వెళ్లండి. లాంతర్లు వెలిగించి తీసుకుపొండి. ఏడి మన సత్తిగాడు. అగుపించడేం?" అన్నాడు సాంబిరెడ్డి. ఒక కాలు మడిచి కుర్చీలో పెట్టుకున్నాడు.

"ఆడి లగ్గం కూడా నిన్నే...సరిగ్గా అమ్మాయిగారి పెళ్లి ముహూర్తానికే కదా దొరా అయింది. ఆడి శోభనం కూడా ఈ రోజు రేత్తిరికే. మొదటి రాత్రి గదిలోకి అంపుతున్నారు. ఇప్పుడు ఆడ్ని ఎట్టా పిలవాలి దొరా. వాళ్ల అవ్వ ఒప్పుకోదు"

"ఓ.... అదా సంగతి. నేను మర్చిపోయా. సత్తిగాడి పెళ్లి కూడా మా అమ్మాయి పెళ్లి ముహూర్తానికి కదూ అయింది. ఆడికీ ఇయ్యాల మొదటి రేత్తిరి అన్నమాట..." అన్నాడు ముసిముసిగా నవ్వుతూ.

"అవును దొరా..."

"సరే. పోనీ ఇంకెవుర్నన్నా పోయి పొత్తులు తెంపుకొని రమ్మను. కూడా నువ్వు కూడా ఎల్లు. లాంతరు ముట్టించుకో ఫో..." అన్నాడు.

వెంకన్న గొంతుకి ఏదో అడ్డం పడినట్లయింది. అయినా బెదురుతూ అన్నాడు.

"అందరూ ఆ పొదల్లోకి పోలేరు దొరా. ఆ పొత్తులు కోసే అలవాటున్న వాళ్లు ఎళ్లగలరు. మనూళ్లో మన సత్తెం ఒక్కడే మొగలిపొత్తులు కొయ్యగలడు. నాయుడిగారి ఈరన్న, గంగయ్యా కూడా మొగలి కోనలోకి పోగలరు కానీ ఆళ్లిద్దరూ ఊళ్లో లేరు. కొండకి పోయినారు" అన్నాడు.

ఆ మాటతో కయ్యిమన్నాడు సాంబిరెడ్డి. అంత వరకు ఆయనలో ఉన్న శాంతం మాయం అయింది.

"ఏందిరా నెమ్మదిగా సెప్పుంటే సెట్టెక్కుతున్నావ్. ఉబుసుపోక సెప్పున్నానుకుంటున్నావా?" అన్నాడు ఎర్రగా గుడ్లురుముతూ.

"............"

"మరెట్లారా ఇప్పుడు. నాకున్నది ఒక్క కూతురు తల్లి లేని పిల్ల. పెళ్లి చేసుకుంది. నాలుగు మొగలి పొత్తులు అడిగితే ఇయ్యలేనంటురా... నా పొలంలో తోట ఎనకంతా మొగలి పొదలే...ఫో...పోయి ఆ సత్తిగాన్నే ఒకసారి రమ్మని పిలువ్. నేను రమ్మన్నానని చెప్పు. ఇంకా చీకటి పడలేదు. శోభనం అయినా ఎప్పుడో రాత్రి పదింటికి కదా. అయ్యగారు ఎనిమిదింటికి గాని రాడు. ఫో... పోయి ఇక్కడున్నట్టు రమ్మని పిలుచుకురా. ఆడితోనే మాట్టాడతాను" అన్నాడు రుసరుసలాడుతూ.

ఇంక వెంకన్నకి నోరు మెదల్లేదు.

సైకిల్ మీద సత్యం ఇంటికి వెళ్లాడు.

ఇంటిముందు కొబ్బరి ఆకుల పందిరి కింది ఈతాకులు చావల మీద కూర్చొని సరదాగా బందాగులతో మాట్లాడుతున్నాడు సత్యం. నిన్ననే అత్తకూతురితో పెళ్లి జరిగింది. ఇద్దరిదీ అదే ఊరు. ఆ రెండు కుటుంబాలు సాంబిరెడ్డి పాలెగాళ్లు. తరతరాలుగా వాళ్ల వంశం ఆ కుటుంబానికి సేద్యం చేస్తుంది.

వెంకన్నని చూసి "ఏందిరా" అన్నాడు సత్యం.

"నిన్ను దగ్గరుండి దొరగారు ఎంటపెట్టుకొని తీసుకురమ్మన్నారు" అన్నాడు.

"ఎందాకట?!"

"సరే పద" అన్నాడు మేకుకి తగిలించిన కొత్త చొక్కా తీసి తొడుక్కుంటూ.

"పెళ్లి కొడుకు నాయనా. కాళ్ల పారాణి పెట్టిన మూడు దినాల వరకు గుమ్మం దాటకూడదు" అంది తల్లి లచ్చవ్వ.

"దొరగారు కబురు పంపారు. ఏం పనో. పోయొస్తా. ఇంకా చీకటి పడలేదుగా" అంటూ వెంకన్న వెనకాల సైకిల్ మీద కుర్చున్నాడు సత్యం.


ఇద్దరు వెళ్లేసరికి సాంబిరెడ్డి ఇంట్లో లేడు. ఎటో వెళ్లాడు. విషయం చెప్పాడు వెంకన్న.

"అట్టనా! సరే పద" అన్నాడు.

లాంతరు తీసుకుని ఇద్దరూ పొలం దాటి తోట వెనక ఉన్న పుంతలోకి వచ్చారు. కొక్కెం ఉన్న గెడ కర్రని, కొడవలిని సైకిల్‌కి తగిలించారు.

ఎవరుపడితే వాళ్లు మొగిలిపొదల్లోకి పోలేరు.

మొగిలి పొదలు తాడి చెట్ల మధ్య తోపుల్లో దట్టంగా అల్లుకుని ఉంటాయి. మత్తయిన ఆ పూవు



సువా
సనకి తెల్లతాచులు చుట్టలు చుట్టుకొని పడుకొని ఉంటాయి. మొగలిపూలు సువాసనకి అవి పహారా. ఆ సువాసనకి అక్కడే ఉంటాయి.

పట్టపగలే మొగిలి కోనలోకి అడుగుపెట్టాలంటే వెన్ను జలదరిస్తుంది. అలవాటు ఒడుపుతెలిస్తే ఫరవాలేదు. మొగిలి ముళ్లు వాడిగా ఉంటాయి. సత్యం ధైర్యంగానే ఉన్నాడు. కానీ వెంకన్న భయం భయంగా ఉన్నాడు.

ఇద్దరూ తోట దాటి పుంతలోకి వచ్చారు.

దూరంగా తాడిచెట్లు నిలువుగా నిలుచుని ఉన్నాయి. చల్లగాలికి ఊగుతున్నాయి.

ఆ కిందంతా మొగిలి పొదలు...

పచ్చగా బంగారు పొత్తుల్లా ఆ మసకచీకట్ల మధ్య కూడా మెరిసిపోతున్నాయి.


మైకం కమ్మించేటంత మత్తుగా ఆ పూల సువాసన...ఘాటుగా... పొదలు దట్టంగా ఉంటాయి.

కాలు పెట్టేట్టు ఉండదు. పూర్తిగా మసక వెలుతురు తగ్గి చీకట్లు ముసురుతున్నాయి.

ఊరి చివర... తాటితోపులు... పుంతదారి.. చల్లగాలి విసిరి విసిరి కొడుతూంది.

"కొయ్యడం నీకలవాటు అనుకో. కానీ పెండ్లి కొడుకువాయె" అన్నాడు వెంకన్న. ఎందుకో గుబులుగా ఉంది.

"కానియ్యి. మనలాంటి వాళ్లకి అవన్నీ ఎలా కుదురుతాయి. దొరగారి మాట ముఖ్యం. ఆళ్ల తిండి తింటున్నాం. దొర నాకు ఐదు వేలు పెళ్లికి చదివించాడు" అన్నాడు సత్యం విశ్వాసంగా. పసుపు పంచె పైకి ఎగ్గొట్టాడు. కొక్కెం ఉన్న గెడకర్రని పట్టుకున్నాడు.



వెంకన్న పొదలకి కాస్త దూరంగా నిల్చుని లాంతరుని ఎత్తి పట్టుకున్నాడు. సత్యం నెమ్మదిగా కింద చూసుకుంటూ కాస్త ఎత్తు తక్కువగా ఉన్న తాటిచెట్టు దగ్గరకు వచ్చాడు. కాళ్లకి బంధాలు వేసుకుని సగం దాకా తాటిచెట్టు ఎక్కాడు. వెంకన్న గెడకర్ర అందించాడు. ఎత్తుమీంచి చూస్తూ కింద దట్టంగా అల్లుకున్న పొదల్లోని మొగలి పొత్తుల్ని ఒడుపుగా తెంపి దూరంగా విసరసాగాడు. కింద పొదల్లో కాలు పెట్టేటట్టు ఉండదు. తెల్ల తాచులు చుట్టలు చుట్టుకొని పూల బాట ఏసుకుని ఉంటాయి. కాలు మోపితే చాలు బుస్సున పడగలు ఎత్తి కస్సున కాటు వేస్తాయి. వాటి విషానికి ఇంకా విరుగుడు లేదు. అందుకే ఆ పొదల్లో కాలుపెట్టే సాహసం ఎవరూ చెయ్యలేదు. ఎత్తుమీంచి పూలని తెంపాల్సిందే. పచ్చగా బంగారంలో ఉన్న పూలను కోసి దూరంగా విసురుతున్నాడు సత్యం.

వెంకన్న ఆ పూలన్నీ ఏరి సంచిలో వేస్తున్నాడు. భరించలేనంతగా వాటి మత్తయిన సువాసన...

"ఇంక చాల్లేరా సత్యం. చాలానే అయ్యాయి. ఇంక వచ్చెయ్యి"


## నేచురల్ 'ఫెరిమోన్స్'

స్వేదం కారణంగా జనించే శరీర దుర్గంధాన్ని వదిలించుకోవడం కోసం పురుషులు డియోడరెండ్లపై ఆధారపడుతూ ఉంటారు. కానీ వాస్తవానికి కృత్రిమమైన డియోరెండ్ల కంటే సహజసిద్ధంగా శరీరం నుండి వెలువడే స్వేదం స్త్రీల 'మూడ్'ను మెరుగుపరుస్తుందని రీసెర్చర్లు కనుగొన్నారు. పురుషుల స్వేదంలోని 'మాడ్యులేటర్ ఫెరిమోన్స్' అతివల 'మైండ్ సెట్'ను ఇన్‌ఫ్లూయెన్స్ చేస్తుంటారని కెమికల్ సెన్సెస్ సెంటర్, పెన్సిల్వేనియా యూనివర్సిటీకి చెందిన ఓ సైంటిస్ట్ సెలవిస్తున్నారు. ఫ్రాగ్రన్స్ ఫ్రీ సబ్బులను వాడుతూ, నాలుగు వారాల పాటు డియోడరెండ్లకు దూరంగా ఉంచిన పురుషులకు, పురుషుని బాహ్యమూలాలు, స్త్రీల పై పెదవులు పైకి వాసనల బ్లెండెడ్ ఎక్స్‌ట్రాక్ట్స్‌ను అప్లై చేసి, ఫలితాన్ని పరిశీలిస్తే ఆసక్తికరమైన విషయం వెల్లడైంది.

## దంతాలతో 'నవయువ్వనం'

దంతాలను క్రమం తప్పక శుభ్రపరచుకుంటూ ఉండకపోతే యవ్వనంలో ఉన్న వృద్ధాప్యపు ఛాయలు మీ ముఖంపై ఏర్పడే ప్రమాదం ఉంది. దంతాలు ఊడిపోతే దవడ ఎముక కూడా అరిగిపోవడం ప్రారంభిస్తుంది. దంతాలను పట్టి ఉంచే అవసరం లేకపోవడంతో దవడ ఎముక క్షీణించడం ప్రారంభిస్తుంది. తత్ఫలితంగా ముఖంపైని చర్మం కూడా పూర్వపు బిగుతును కోల్పోయి సాగి, ముడతలను ఏర్పర్చుకుంటుంది. ఈ పరిస్థితి తలెత్తితే యువకులు కూడా వృద్ధులుగా కనిపిస్తారు. దంతాలను శుభ్రంగా ఉంచుకుంటూ పిప్పిపళ్లు ఏర్పడకుండా చూసుకోవాలి.

–కవిత




అన్నాడు వెంకన్న.

పొదల్లో పాములు కదులుతున్నాయి. సరసర శబ్దం వస్తుంది.

"మా ఇంటికి కూడా నాలుగు తీసుకుపోతే. మా మరదలుకి ఈ పూలంటే మహా మోజులే..'' అంటూ సత్యం మరి కాసిన్ని పొత్తులు తెంపాడు. చెట్టు నుంచి నాలుగు అడుగులు కిందికి దిగి దగ్గరగా పొదలో మెరిసిపోతున్న పొత్తుని తెంపబోయిన సత్యం "అబ్బా'' అంటూ బాధగా మూల్గాడు. కన్నున పొదంలో వాడిగా ముల్లు దిగింది. బాగా లోతుగా దిగినట్లుంది. ప్రాణం జివ్వు మంది. కల్లు బైర్లు కమ్మాయి. ఉఫ్... ని ఓదార్చుకుంటూ చేతిలోని గెడకర్రని దూరంగా విసిరేశాడు.

అప్పటికే చీకట్లు దట్టం అయ్యాయి.

మత్తయిన మొగిలి సువాసనలతో పాటు మినప రొట్టెలు కాల్చిన కమ్మని వాసన. తెల్లతాచులు ఆహారం తిని గాలిని వదిలితే వచ్చే వాసన...

దగ్గర్లో తాచుల పూత్కారాలు వినిపిస్తున్నాయి. సరసర పొదలు మధ్య కదులుతున్న అలికిడి...

కాలిలో ముల్లు దిగి విపరీతంగా బాధపెడుతుంది. దాన్ని తీస్తేగానీ ఆ యాతన తగ్గదు.

కళ్లలో నీరు తిరుగుతుంటే కుంటుతూ, చెట్టు దిగి వెంకన్న దగ్గరకి వచ్చాడు సత్యం.

"ఏంటి సత్యం అంతలా మూలిగావ్''

"కాలిలో ముల్లు దిగిందే'' అన్నాడు అరచేత్తో మోకాలిదగ్గర గట్టిగా పట్టుకుంటూ.

"అలా రాయి మీద కూర్చో కాస్సేపు''

"బాగా చీకటి పడింది. ఎక్కువ సేపుఉండడం మంచిది కాదు. పోదాం పద. మరీ ఆలీసెం అయితే మా అమ్మ కేక లేస్తుంది'' అన్నాడు.

పూలసంచి సైకిల్‌కి తగిలించి కర్రని గడకిందుగా పెట్టి ఇద్దరూ పుంతదాటి వచ్చారు. కాలులో ముల్లు విపరీతంగా బాధ పెడుతుంది. పంటి బిగువున బాధ ఓర్చుకుంటున్నాడు సత్యం.

సత్యం ఇల్లు నాలుగడుగుల దూరంలో సైకిల్ ఆపాడు వెంకన్న. సంచిలోంచి నాలుగు పొత్తులు తీసి అందించాడు. చీకటిగా ఉంది చుట్టుతా.

"సరే. నువ్వెళ్లు. ఆలీసెం అయితే దొరగారు తిడ తారు'' అన్నాడు సత్యం.

అప్పటికే బాగా చీకటి పడిపోయింది.

వెంకన్న సైకిల్ పక్కకి మళ్లించి దొరగారింటి వేపు వేగంగా తొక్కసాగాడు. సత్యం విపరీతంగా పోటు పెడుతున్న కాలిని అరచేత్తో గట్టిగా పట్టుకొని ఇంకొక చేత్తో మొగలిపొత్తుల్ని పట్టుకొని అతిప్రయాసతో నడుస్తూ ఇంటి ముందుకి వచ్చాడు. కాలు భూమి మీద ఆన్చలేకపోతున్నాడు. చుట్టూ చీకటి. అయినా బాధని పళ్లబిగువున అణిచి, కళ్లు మూసుకొని ఇంటిదాకా ఈడుస్తున్నట్టు నడుస్తూ వచ్చాడు. కళ్లు గిర్రుమంటున్నాయి. పందిట్లోకి వస్తూనే ధబ్బున కింద పడిపోయాడు. లాంతరు వెలిగించి పందిట్లో కొక్కానికి తగిలించటానికి వచ్చిన లచ్చువ్వ నిలువునా విరుచుకుని పడిపోతున్న కొడుకుని చూసి "ఓలమ్మో... నా బిడ్డో....'' అని గావుకేక పెడుతూ ఒక్క పరుగున కొడుకు దగ్గరకి వచ్చింది.

"ఏమైందిరా బిడ్డా... నా అయ్యా...'' అంటున్న లచ్చువ్వ నోట్లోంచి నురగలు కక్కుతూ ఒళ్లంతా నల్లగా మారిపోతున్న సత్యాన్ని చూస్తూ వెర్రివెర్రి కేకలు పెట్టసాగింది.

"ఓలమ్మో. వద్దంటే మొగిలి కోనలోకి వెళ్లాడు. తెల్లతాచు కాటేసి నట్టుందిరా భగవంతుడా...'' అంటూ గుండె పగిలినట్టు గట్టిగా గావుకేకలు పెడుతూ శోకం తీసింది.

ఇంట్లోంచి పెళ్లి జనం అంతా పరుగు పరుగున పందిట్లోకి వచ్చారు.

అప్పటికే నోట్లోంచి నురగలు కక్కుతూ గిజగిజ కాళ్లు చేతులు తన్నుకుని తల పక్కకి వాల్చేశాడు సత్యం. అరికాలికి మొగలి ముల్లు గుచ్చుకుందనుకున్నాడు. కానీ తెల్లతాచు కాటేసింది.

పచ్చని కొబ్బరాకులు పందిట్లో సత్యం శవం మీద పడి గోలుగోలున ఏడుస్తున్నారు తల్లీతండ్రి, పెళ్లిజనం, పసుపు చీరలో ఉన్న సత్యం పెళ్లాం గౌరి మేనబావ శవాన్ని కన్నీళ్లతో కడుగుతుంది.

సరిగ్గా అదే సమయంలో వెంకన్న మొగలి పొత్తుల్ని బుట్టలో పోశాడు. ఆ బుట్టని కూతురు సువర్ణ ముందు పెట్టించాడు సాంబిరెడ్డి.

"ఇదిగో తల్లి బుట్టెడు పూలు. ఎన్ని కుట్టుకుంటావో నీ ఇష్టం. నువ్వు కోరితే సూర్యచంద్రుల్నే తేగలను నేను. అలాంటిది...నా పొలంలో మొగిలిపొత్తుల్ని తెప్పించలేనా?'' అన్నాడు సాంబిరెడ్డి గర్వంగా మెరిసే ఉంగరాలు వేళ్లతో మీసం సవరించుకుంటూ.

"నాన్నా'' అంటూ సిగ్గుగా గారంగా తండ్రి భుజం మీద తలవాల్చింది అచ్చం మొగిలిపొత్తులానే ఉన్న సువర్ణ.

రాత్రి పది గంటల సమయంలో సాంబిరెడ్డి ఇంటి ముందు పెళ్లి సన్నాయి మోగింది.

సరిగ్గా అదే సమయంలో సత్యం ఇంటి ముందు చావు డప్పు మోగింది.

ఒకడి ఆనందం ఇంకొకడికి విషాదం.

అనాదిగా నడుస్తున్న చరిత్ర అదే కదూ?

★